# కంచ గచ్చిబౌలి భూములపై మాట్లాడే అర్హత ఎమ్మెల్యేకి లేదు..!

## ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర విద్యార్థి నాయకుడు సాయికుమార్ పంతుల..



కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద..

- కంచ గచ్చిబౌలి 400 ఎ. భూమిపై సుప్రీం కోర్టు ఆదేశాలు.. ఎమ్మెల్యే వివేక్ ప్రెస్‌మీట్..
- ప్రెస్‌మీట్‌లో కాంగ్రెస్ ప్రభుత్వంపై ఎమ్మెల్యే వివేకానంద విమర్శలు..
- కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించే అర్హత వివేకానందకు లేదన్న సాయికుమార్..
- గాజులరామారం ప్రభుత్వ భూముల కబ్జాలపై ఏనాడు ప్రెస్‌మీట్ పెట్టలేదు..
- కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో వందల ఎకరాలు కబ్జాకు గురైతే ప్రశ్నించలేదు..
- హెచ్ఎంటి ఎక్సెస్ ల్యాండ్‌ని "హెచ్ఎండిఏకి" బదిలీ చేస్తుంటే అడ్డుకోలేదు..



సాయికుమార్ పంతుల.. ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర విద్యార్థి నాయకుడు..

**కంచ గచ్చిబౌలి సెంట్రల్ యూనివర్శిటీ 400 ఎకరాల భూముల వివాదంపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును తాము స్వాగతిస్తున్నామని బీఆర్ఎస్ విప్ ఎమ్మెల్యే కే.పి.వివేకానంద ప్రెస్‌మీట్‌లో విమర్శలు.. కాంగ్రెస్ వర్గీయుల్లో ఆగ్రహ జ్వాలలు నింపుతుంది.. కుత్బుల్లాపూర్‌లో ప్రభుత్వ భూముల కబ్జాలపై, పదేళ్ళుగా స్పందించని స్థానిక ఎమ్మెల్యే వివేకానందకి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించే అర్హత లేదని ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర విద్యార్థి నాయకుడు సాయికుమార్ పంతుల ఓ ప్రకటనలో పేర్కొన్నారు.. "కూట్లో రాయి తీయలేనోడు ఏట్లో రాయి తీస్తాడట" అంటూ సాయికుమార్ పంతుల ఎద్దేవా చేశారు..**

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, మే 17:**

కాంగ్రెస్ ప్రభుత్వంపై నిందలు వేస్తున్న బిఆర్ఎస్ కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానంద, తన నియోజకవర్గంలో కబ్జాలపై దృష్టి సారిస్తే బాగుంటుందని ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర విద్యార్థి నాయకుడు సాయికుమార్ పంతుల తీవ్రంగా విమర్శించాడు.. బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కేంద్రం నుండి వచ్చిన జీవో కుత్బుల్లాపూర్ హెచ్ఎంటి ఎక్సెస్ ల్యాండ్‌ను హెచ్ఎండిఏకి బదిలి చేసిన సమయంలో ఎమ్మెల్యే వివేకానంద ఎందుకు అడ్డు కోలేదని ప్రశ్నించారు.. కంచ గచ్చిబౌలి గురించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే వివేకానందకి, హెచ్ఎంటిలో ఎన్నో వృక్షాలు తొలగిస్తుంస్తుంటే నెమళ్ళు గుర్తు రాలేదా..! అంటూ సాయికుమార్ పంతుల ఎద్దేవా చేశాడు.. మీ బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఎన్ని వేల ఎకరాలు అడవి ప్రాంతాలని, చెరువులను, మూసేసి బడా రియల్ ఎస్టేట్ వ్యాపారులకు కట్టబెట్టినప్పుడు ఏమైందని ఆరోపించారు.. హైదరాబాద్ అభివృద్ధి అంటారు, అదే కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు మాత్రం వైల్డ్ లైఫ్ ప్రొటెక్షన్ ఆక్ట్ 1972 ఇవన్నీ మీకు గుర్తుకొస్తాయి.. కంచ గచ్చిబౌలి 400 ఎకరాలు నాయపోరాటంతో ప్రవేట్ ఆధీనంలోకి వెళ్ళకుండా, కాపాడి యువత కోసం నూతన ఐటీ కారిడార్, నూతన ఉద్యోగాల కల్పన కోసం చేపట్టిన కృషిని తప్పు దోవ పట్టించారు అన్నారు.. సీఎం రేవంత్ రెడ్డి గురించి మాట్లాడే నైతిక విలువ కూడా మీకు లేదని సాయికుమార్ పంతుల ఆగ్రహం వ్యక్తం చేశారు..

కంచ గచ్చిబౌలి 400 ఎకరాల కోసం రాద్ధాంత చేస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే వివేకానందకు, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలో ఎన్ని వందల ఎకరాలు కబ్జా గురయ్యాయో ప్రజలందరికీ తెలుసని ఎన్ఎస్‌యుఐ తెలంగాణ రాష్ట్ర విద్యార్థి నాయకుడు సాయికుమార్ పంతుల గుర్తు చేశాడు.. గాజులరామారం సర్వే నెంబర్ 307 స్టేట్ ఫైనాన్స్

### బీఆర్ఎస్ హయాంలో ప్రభుత్వ భూముల కబ్జాలు..

కార్పొరేషన్ భూములు, సర్వే నెం.342 రాజన్న భస్తీ, 329 ప్రభుత్వ భూముల కబ్జాదారులు మొత్తం బీఆర్ఎస్ నేతల అనుచరులేనని ఆరోపించారు.. పేట్ బషీరాబాద్ సర్వే నెం.25/1 ప్రభుత్వ భూమిలో కబ్జాలకు పాల్పడేది బీఆర్ఎస్ మహిళా నాయకురాలు అనేది నిజం కాదా.. సొంత నియోజకవర్గంలో ప్రభుత్వ భూములు కాపాడలేని ఎమ్మెల్యే కంచ గచ్చిబౌలి భూములపై మాట్లడటం హాస్యాస్పదంగా ఉందని సాయికుమార్ పంతుల అన్నారు.

